వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 26 జూన్ 2024


## ఆకాశానంటుతున్న కూరగాయలు ధరలు

నిమ్మనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :



నిమ్మనపల్లె మండలంలోని వారపు సంతలో కూరగాయాలు వినియోగదారుల కొనేటట్లు లేదు. కొద్దిరోజుల క్రితం వరకు సాధారణ స్థితిలో ఉన్న కూరగాయాల ధరలు గత పదిరోజునలుగా భారీగా పెరిగిపోయాయి. ప్రస్తుతం నిమ్మనపల్లె వారపుసంతలో వారానికి ఒక్కసారి సోమవారం మాత్రం జరుగుతుంది. ప్రస్తుతం వంకాయ, బీర, బెండ, చిక్కుడు, పచ్చిమిరప, మునగ, మల్లుంగి, టమోటాలతో పాలు ఏ కూరగాయను వినియోగదారుడు కొనాలన్నా రూ.100పై మాటే. ఎర్రగడ్డలు కిలో రూ.50, తెల్లగడ్డలు రూ.250, ఆకుకూరలు కట్ట రూ.20లు అమ్మడంతో రైతుల్లో మాత్రం అనందం కనిపించినా వినియోగదారుల్లో మాత్రం కన్నీళ్ళు కనపడుతున్నాయి. ఈ స్తితిలో చికన్ రూ.250లు కాగా, చేపలు రూ.200, మటన్ రూ.750లు చొప్పున అమ్ముతున్నారు. కత్త ప్రభుత్వంలోనైనా నిత్యవసర సరుకుల ధరలు సామాన్య, మద్య తరగతి ప్రజలకు అందుబాటులకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## 23న జిల్లాకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

- జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

రాయచోటి, జూన్ 25, ప్రభాతవార్త:



ఈనెల 26న రవాణా, యువజన మరియు క్రీడల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి జిల్లా కేంద్రం రాయచోటికి విచ్చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 26న మంత్రి సాయంత్రం 4.10 గంటలకు కుప్పం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 6.10 గంటలకు రాయచోటి జిల్లా కేంద్రం చేరుకొని క్యాంపు కార్యాలయంలో బస చేస్తారు. అనంతరం నిర్ణయించబడే కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు.

# కళాత్మక నేతన్నలు...కనుమరుగు

## - దీవాళా దిశగా చేనేత రంగం

మదనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :

ఒకప్పుడు చేతి వృత్తుల్లో రారాజుగా రాణించిన చేనేత కార్మికుడు నేడు ఆదరణ లేక వృత్తిని వదిలి వలసబాట పట్టాడు. దూదిపోగును నమ్ముకొని చేతి గూళ్ళు కాయలు కాసేలా మగ్గం తిప్పిన కార్మికుల కుటుంబాలు ఇవాళ దివాళ దిశగా పయనిస్తున్నారు. కుటుంబ సభ్యులు రోజంతా పడుగు పట్టినా పొట్టలు నింపుకునే గుప్పెడు మెతుకులకు కూడా కూలి గిట్టుబాటు కావడం లేదు. దీంతో నేత పనిలో అద్భుత వస్త్రాలు నేచే కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈ రంగం ఉనికి, ఉపాధిని కోల్పోయే దశకు చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు చేనేత సొసైటీలు అప్పులు, అవినీతి ఊబిలో కూరుకుపోయాయి. మరి కొందరు నాయకులు కార్మికుల పొట్టగొట్టి సబ్సిడీ నిధులను దండుకునేందుకు బోగస్ సొసైటీలను సృష్టించి చేనేత బ్రతుకుల్ని ఛిద్రం చేస్తున్నారు. ఈ వృత్తిపై నమ్మకం లేని అపురూపమైన చేనేత చీరలు, అంతర్జాతీయ పేరుపొందిన వ స్త్రాలను సృష్టించగల కళాత్మకత ఉన్న కార్మికులు ఎందరో బుతుకు తెరువుకోసం వలసబాట పట్టారు. కొందరు వృత్తిని గుప్పెడు మెతుకుల కోసం దూర ప్రాంతానికి వెళ్ళి పొట్ట పోసుకుంటున్నారు. సంక్షోభంలో చిక్కుకున్న చేనేత రంగాన్ని పాలకులు అశ్రద్ద చేయుటం వల్ల దాదాపు 40వేల మంది కార్మికులు ఈ వృత్తిని వదలి ఇతర వృత్తుల్లోకి వలస వెళ్ళినట్లు చెబుతున్నారు. ముడిసరుకు ధర గణనీయంగా పెరగడం, హ్యాండ్ల్యూం, మరమగ్గాలు, యంత్రాలు రావడంతో ఈ రంగం దివాళాదీసి దీన్ని నమ్ముకొన్న కార్మికులు జీవనం సంక్షోభంలోకి కూరుకుపోయింది. చేనేత పరిశ్రమను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయకపోవడ ం వల్ల ఈ దస్థితి ఏర్పడిందని కార్మికులు వాపోతున్నారు. నీ రుగట్టువారిపల్లెలో ఉన్న కార్మికుల్లో కేవలం 15నుంచి 20శాతం మా త్రమే సొంత మగ్గాలు ఉన్నాయి.మిగిలిన కార్మికులు మాస్టర్ వీవర్స్ అప్పుగా అందించిన మగ్గాలపై నేత నేస్తూ వాళ్ళు ఇస్తున్న కొద్దిపాటి కూలీతో జీవనాన్ని గడుపుతున్నారు. అందులోనూ నేత పని చేస్తున్న వారిలో 10శాతం వరకు పటిష్టమైన మగ్గాలు ఉండగా ఎక్కువ శాతం కార్మికులు గుంట మగ్గాలపైనే నేత నేస్తున్నారు. పురుషుల కంటే మహిళలే ఈ వృత్తిని నమ్ముకొని పని చేస్తున్నారు. అయినా ఈ వృ త్తిపై, పనిపై బోరాసా లేకపోవడంతో కొత్తవారు ఈ వృత్తిలోకి రావ టం లేదు. డివిజన్‌లో వ్యవసాయం తరువాత ఈ వృత్తిలో సుమారు అధికశాతం ఆధారపడి జీవిస్తున్నారు.

**ఆదరించని పాలకులు...వాగ్దానాలతోనే సరి...**

పాలకులు చేనేతలను ఆదుకోవడం లేదు. ఎందరో ప్రముఖులు చేనేత విశిష్టతను పదే పదే చెబుతున్నా అవసరమైన వనరులను మాత్రం సమకూర్చడం లేదు. చేనేత కార్మికులకు గతంలో ఉపయోగపడిన పొదుపునిధి, మకోషెడ్‌లు, దీన్‌దయాల్, హత్కర్గ్ వంటి పథకాలు ఎప్పుడో రద్దు అయ్యాయి. పనులు లేక మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లెలో 20శాతం సొసైటీలు మూతపడ్డాయి. చేనేత సమస్యలు పరిష్కారం కోసం ఏ ముఖ్యమంత్రి,

మిగతా 3లో...



## బొల్లిమచ్చలు అంటువ్యాధి కాదు



కడప, జూన్ 25, ప్రభాతవార్త

బొల్లి మచ్చులు అనేవి ఒకరి నుండి ఒకరికి సంక్రమించే అంటువ్యాధి కాదని జిజిహెచ్ (రిమ్స్) డెర్మటాలజి విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ విటిలిగో డే (బొల్లిమచ్చ దినోత్స వం) సందర్భంగా కడప జిజిహెచలోని చర్మ వ్యాధులు (డెర్మటాలజి) విభాగంలో సంబంధిత హెచ్‌ఓబి డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో బొల్లిమచ్చలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లిమచ్చులు అనేవి ఒకరి నుండి ఇంకొకరికి సంక్రమించే జబ్బు కాలదని, వంశపారపర్యంగా కూడా వచ్చే వ్యాధి రాదని, వివాహానికి బొల్లి వ్యాధి ఎలాంటి అడ్డుకాదని వివరించారు. బొల్లిమచ్చల వలన ఒక వ్యక్తి శారీరక, మానసిక సౌకర్యార్థంపై ఎలాంటి ప్రభావం ఉండబోదన్నారు. వ్యాధి ప్రారంభదశలోనే చర్మవ్యాధుల నిపుణుల పర్యవేక్షణలో వైద్యం చేయించుకోవాలని సూచించారు. కాబట్టి తెల్లమచ్చలు, బొల్లితో ఉన్న వారి పట్ల వివక్షతను చూపకుండా సమాజంలో అందరితో సమానంగా ఆదరించాలన్నారు. వారిని అందరికితో కలివిడిగా ఉండేలా మానసిక ధైర్యాన్నిచ్చి చికిత్స చేయించేందుకు సహకరించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో డెర్మటాలజి విభాగం వైద్యులు సుభాషిణి, సరోత్తమరెడ్డి, శిరీష, జ్యోతి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, పిజి వైద్యులు, మిగతా వైద్యులు తదితరులు పాల్గొని ప్రజల్లో అవగాహన పెంపొందించారు.

## మారిన జీవనశైలితోనే గుండెజబ్బులు



మదనపల్లెక్రైం, జూన్ 25 ప్రభాతవార్త :


పట్టణంలోని గుప్తా మల్టి స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండెజబ్బులు, ఆదునిక చికిత్సా విధానాలపై అపోలో ఆసుపత్రిలో మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్డియాలజిస్టు లక్ష్మికాంత్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ప్రతిరోజూ వ్యాయామం, స్మోకింగ్ వంటి దురలవాట్లకూ దూరంగా లేకపోవడంతో ప్రతి వారిలో అధికంగా బీపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నట్లు డాక్టర్ తెలిపారు. ఆధునిక చికిత్సా విదానాలైన కటింగ్ బెలూన్, రోటానేషన్ ఇంట్రావ్యాస్కులర్‌న లితౌట్ ట్రిప్పి తదితరాలను ఉపయోగించి చికిత్స చేయవచ్చునన్నారు. వీటి ద్వారా ప్రాణాప్రాయ స్థితిలోని ఎలాంటి గుండెజబ్బులకైనా చికిత్స అందించవచ్చునన్నారు. గుండెజబ్బుల బారిన పడకుండా ఉండాలంటే రోఉకు 45నిమిషాలు వాకింగ్ చేయడం, ఆరోగ్యకరమైన ఆహారాలు తీసుకోవడం మంచిదన్నారు. ఈ సమావేశంలో అపోలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వెంకటరత్నం, డాక్టర్ రుషికేష్, ఆదిత్యలు పాల్గొన్నారు.

## తన కూతురు భూమిని దర్జాగా అనుభవిస్తున్న ప్రబుద్దులు

సోలీసులకు,రెవెన్యూ అధికారులకు తెలిపిన ఫలితం శూన్యం.

రైల్వేకోడూరు,జూన్ 25,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చెన్న రాజు పోడు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 956/1 ఐదు ఎకరాల 33 సెంట్లు మామిడి తోటను పగడాల శశికాంత్ అనే వ్యక్తి దౌర్జన్యంగా పంట సాగును మరియు మామిడి తోటను స్వాధీనం చేసుకుని పలు రకాల ఇక్కట్లకు గురి చేస్తున్నాడని రిటైర్డ్ జవాన్ వెంకట్రామరాజు విలేకరుల వద్ద విలపించారు.ఆయన వివరాల మేరకు గత 23 సంవత్సరాల క్రితం 5 ఎకరాల 33 సెంట్లు లో టేకు మామిడి బోరు మోటరు అన్ని తన కూతురు అయిన లక్ష్మీ జోష్నాకు ఏర్పాటు చేశానని, అయితే తాను విదేశాలలో ఉన్న సందర్భంలో తన కూతురు హైదరాబాదు నందు ఉన్న సందర్భంలో ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు చెందిన అల్లుడు దౌర్జన్యంగా మామిడి తోటను ఆక్రమించి పంటను కోసుకొని వెళుతున్నాడని, వెంకట రామరాజు తెలిపారు. దీని పై స్థానిక కోడూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదని అదే విధంగా తాసిల్దార్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేస్తే ఎటువంటి చర్యలు చేపట్టలేదని వెంకట రామరాజు ఆవేదన చెందారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నాతాధికారులు తన కూతురికి చెందిన 5.33 మామిడి తోటను తిరిగి అప్పగించాలని,లేని పక్షంలో ప్రజాసంఘాలతో ఉద్యమాలను లేవదీస్తానని ఆయన విలేకరులకు తెలిపారు.



## జగన్‌కు అసాధారణ భద్రత సమంజసం కాదు

వేంపల్లె, జూన్ 25, ప్రభాతవార్త ః

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు 986మంది భద్రతా సిబ్బందితో అసాధారణ రీతిలో ప్రభుత్వం భద్రత కల్పించడం సమంజసం కాదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌కు తాడేపల్లె నివాసం వద్ద 934మందితో, హైదరాబాదులో లోటస్‌పాండ్ వద్ద 9మందితో, ఇడుపులపాయ వద్ద 33మందితో, పులివెందులలో 10మందితో అసాధారణ రీతిలో భద్రత కల్పించడం సమంజసం కాదన్నారు.



# ఎన్నికల ఖర్చు వివరాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం

కడప, జూన్ 25, ప్రభాతవార్త

జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఆధ్వర్యంలో శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించామని డిఆర్ఓ తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల్లో పోటీచేసిన అన్ని నియోజకవర్గాల అసెంబ్లీ అభ్యర్థులకు, పార్లమెంటు అభ్యర్థులకు, ఎన్నికల ఏజెంట్లకు, జిల్లా ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్ సింబ్బందికి ఎన్నికల ఖర్చుల వివరాలపై జిల్లా ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్ కమిటీ ఆధథవర్యంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమంను డిఆర్ఓ గంగాధర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024లో జిల్లాలో పోటీ చేసిన అన్ని నియోజకవర్గాల అభ్యర్థులు పార్లమెంటు అభ్యర్థులు తమకు సంబంధించిన ఎన్నికల జమాఖర్చుల వివరాలను జిల్లా ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్ కమిటీకి సబ్మిట్ చేయాలని తెలిపారు. జిల్లాకు ఈ నెల 29 నుండి జూలై 6 వరకు రాష్ట్ర ఎన్నికల ఎక్స్‌పెండేచర్ అబ్జర్వర్ రానున్న నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం పోటీ చేసిన ప్రతి అభ్యర్తి తమ యొక్క జమాఖర్చులు వివరాలు, బిల్స్, ఓచర్లు, బ్యాంకు పుస్తకాలు సరైన క్రమంలో జూలై 3 లోపు సబ్మిట్ చేయాలని తెలిపారు. అలాగే ఎన్నకల పోటీ చేసిన అభ్యర్థుల ఏజెంట్లు, రిజిష్టర్లు, , ఖర్చుల వివరాలు అన్ని ఓరిజినల్ ఫార్మేట్‌లో సమర్పించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులే కాకుండా పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల అకౌంటు ఖర్చులను చూపాలన్నారు. రూల్ 86 ప్రకారం దేని కోసం ఖర్చు చేశారు తేదితో సహా తెలియజేయాలన్నారు. నామినేషన్ తేది నుండి ఎన్నికల ఫలితాల తేది వరకు అభ్యర్థులు బిల్లులు చెల్లించినవి, ఇంకా చెల్లించాల్సిన వికూడా ఖర్చుల వివరాల్లో పొందపరచాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నియమావళి రూల్ 90 ప్రకారం మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అభ్యర్థికి సంబంధించి ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలలోపు, పార్లమెంటు అభ్యర్థికి సంబంధించి రూ.95 లక్షలు మించి చేయరాదన్నారు. అభ్యర్థులకు వచ్చిన సోర్స్ ఆఫ్ ఫండ్‌పైన ఎన్నికల జమాఖర్చుల్లో తెలపాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 27 వ తేది



ఉదయం 10.30 గంటల నుండి 5 వరకు అకౌంట్స్ రిసెప్షన్ టీం సిబ్బంది కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలులో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎన్నికల జమాఖర్చులపై ఖచ్చితంగా వివరాలు తెలపాలని అలాగే ఓరిజినల్ కాపీలు సమర్పించాలన్నారు. లేకపోతే సెక్షన్ 10 కింద మూడు సంవత్సరాల లోపల గెలిచిన అభ్యర్థులు డిస్ క్వాలిఫై అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థులు ఏజెంట్లు అకౌంటు జమాఖర్చులు సమర్పించిన తర్వాత అకౌంట్ స్క్రూటిని టీం అకౌంటు ఖర్చుల వివరాలను చెక్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా న్నికల అధకారి వచ్చే నెల 12 లోపల రాష్ట్ర ఎన్నికల అధికారికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఏజెంట్లు జిల్లా ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్ కమిటీ వారికి అకౌంటు రికన్సలేషన్ వివరాలపై సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించనందునే కార్యాలయాల కూల్చివేత

- పారదర్శకంగా తెదేపా పాలన
- వైకాపాలాగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం
- అధికార దుర్వినియోగం చేసిన అధికారులను ఉపేక్షించం
- ఎర్రచందనం స్మగ్లర్లకు లైసెన్సు తుపాకులా?
- పాడాలో జరిగిన అవినీతిని బయట పెడతాం
- గండి క్షేత్రంలో కోట్ల రూపాయల అవినీతి



పులివెందుల, జూన్ 25, ప్రభాతవార్త ః

నియమ, నిబంధనలు పాటించకపోవడం వల్లనే వైఎస్ఆర్‌సీపీ కార్యాలయాలను కూల్చివేయడం జరుగుతోందని, వైకాపా ప్రభుత్వంలాగా కక్ష సాధింపులకు పాల్పడమని, తెదేపా పాలన పారదర్శకంగా ఉంటుందని అందుకు నిదర్శనం పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించినప్పుడు వందలాది మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించడమేనని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందులలో గత ఐదేళ్లుగా పాడా పేరుతో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, అవినీతిని త్వంలో ప్రజల ముందుకు తెస్తామన్నారు. కొంతమంది అధికారులు తెదేపా కార్యకర్తలను ఇబ్బంది పెట్టి పైశాచిక ఆనందం పొంది నేడు తెదేపా ప్రభుత్వం రాగానే తెదేపా వీర విధేయులమని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. అన్నీ గమనిస్తున్నామని అలాంటి అధికారులను ఉపేక్షించేది లేదన్నారు. సింహాద్రిపురం ఎస్సైగా పనిచేసే అనీల్ పోలింగ్ రోజున తనను ఒక ఎమ్మెల్సీ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారని, అటువంటి వారిని వదిలిపెట్టేది లేదన్నారు. గండి క్షేత్రంలో ఈవో ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ నుండి విరాళాల సేకరణలో భారీగా అవినీతి జరిగిందని బయటకు తీస్తామన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లకు కూడా తుపాకులు ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు తాము రుణపడి ఉంటామని, ఈ ప్రాంత అభివృద్ధి తమ ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్మిస్తున్న ఆ పార్టీ కార్యాలయాలకు ఎక్కడ కూడా అనుమతులు లేవని, వాటిని రామ్‌కీ సంస్థ యజమాని అయోధ్య రామిరెడ్డి పేరుతో నెలకు రూ.1000 చొప్పున 33 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ కార్యాలయాలకు అనుమతులు ఉన్నా పడగొడుతున్నారని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. అనుమతులు ఉంటే అధికారులు ఎవరు కూడా కార్యాలయాలను కూల్చరని, అనుమతులు ఏవో ప్రజల ముందుంచాలని తెలిపారు. ఇదంతా తెదేపా చేయిస్తుందని ప్రజల ముందు మాట్లాడడం చాలా దారుణమైన విషయం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెదేపా కార్యాలయాలకు అనుమతులు లేకుండా ఉంటే ఆ కార్యాలయాలను జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడో కూల్చి వేసేవాడని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా లేకుండా సాధారణ ఎమ్మెల్యేగా చూడకుండా ఆయనకు భద్రత కల్పించడం జరిగిందన్నారు. గండి క్షేత్రంలో కూడా ఎంతో అవినీతి జరిగిందని, గండి క్షేత్రంపై కూడా విచారణ జరిపిస్తామన్నారు. వైఎస్ఆర్‌సీపీకి వీరవిధేయులుగా పనిచేసిన అధికారులు తెదేపాకు విధేయులమని చెప్పుకుంటూ మళ్లీ జిల్లాలోనే పోస్టింగుల కోసం ఎగబడుతున్నారని మీరంతా తెదేపా కార్యకర్తలతో పాటు ప్రజలను కూడా ఎంతగానో హింసించారని, అలాంటి వారిపై కూడా తగిన చర్యలు ఉంటాయని అన్నారు.

సింహాద్రిపురంలో పనిచేస్తున్న ఎస్సై అనీల్‌కుమార్ గతంలో పులివెందులలో పనిచేస్తూ మట్కా, గుట్కా, తదితర వాటిపై డబ్బులు వసూలు చేస్తూ విలాసవంతమైన కార్లను, వాహనాలను తీసుకుని విలాసవంతమైన జీవితం గడిపారని, ఈయనపై తానే ఫిర్యాదు చేస్తే పులివెందుల నుండి బదిలీ చేశారని, ఈయన కూడా ఇప్పుడు మళ్లీ కడప జిల్లాలో పోస్టింగ్ కోసం ప్రాకులాడుతున్నారని, ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. పులివెందుల ప్రాంత ప్రజలపై ఎలాంటి కోపతాపాలు లేవని ఎవరిని కూడా వ్యత్యాసం చూడమని, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి తమకు ముఖ్యమని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు స్థానిక సంస్థలు అడ్డంకి కారాదు

కడప కార్పొరేషన్, జూన్ 25, ప్రభాతవార్త:

మున్సిపల్ నగరాలలో కానీ, గ్రామాల్లో కానీ కొన్ని అభివృద్ధి పనులు చేయాలంటే తీర్మానాలు అవసరం అవుతాయని కడప నగర మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో పాలక వర్గాలు, ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉండడం వల్ల అభివృద్ధి పనులకు ఆటంకాలు ఉంటాయన్నారు. కనుక ఇటువంటి పరిస్థితులను రానివ్వకూడదని తెలిపారు. అభివృద్ధి జరగాలంటే స్థానిక సంస్థలు కూడా సహకరించాలన్నారు. మంగళవారం కడపలో విలేకరులతో మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా మాట్లాడుతూ గతంలో అప్రజాస్వామికంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి కాబట్టి అభివృద్ధికి ఆటంకం కలగకూడదు. ప్రభుత్వం చొరవ తీసుకొని విచక్షణాధికారాన్ని ఉపయోగించి స్థానిక సంస్థల పాక వర్గాలను రద్దు చేసి ఎన్నికలు నిర్వహించడం సమంజసంగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

మొదటిపేజి తరువాయి

# కళాత్మక నేతన్నలు...కనుమరుగు

ఎలాంటి పథకాలు పెట్టలేదు.

**నూతన జౌళీ విధానమే చేనేత సంభోభానికి కారణం:**

నూతన జౌళి విధానం చేనేత సంక్షోభానికి కారణమని చెబుతున్నారు. ఈ విధానమే చేనేత భవితను అగమ్యగోచరంగా మార్చింది. దీంతో చేనేత పరిశ్రమ నానాటికి నిరాదరణకు గురవుతోంది. దీనివల్ల చేనేత పరిశ్రమ నిరాదారణకు గురవుతోంది. పాలకుల నిర్లక్ష్యం కూడా తొడై ఎన్నో కుటుంబాలు ఈ వృత్తిని వదిలేసి ఇతర చేతివృత్తుల్లో కొనసాగుతున్నారు. కొందరు కార్మికులు చేనేత వృత్తినే నమ్ముకొని అరకొర సంపాదనతో జీవనం వెళ్ళదీస్తున్నారు. చేనేత వృత్తి తప్ప మరేపని చేతకాని కార్మికులు ఆర్ధాకలితో ఆలమటిస్తున్నారు. చేనేత పరిశ్రమకు నూలు కొరత ఏర్పడడం, నూలు ధరలు విపరీతంగా పెరిగాయి. పెరగిన ధరలపై ప్రభుత్వం చోద్యం చూస్తున్నదనే భావనకు కార్మికులు వచ్చారు.

**అలంకార ప్రాయంగా చేనేత సొసైటీలు...**

ప్రభుత్వం నేత కార్మికులకు పలు పథకాలు ప్రవేశపెడుతున్నా వాటి ఫలాలు కార్మికులకు అందడం ఏదు. ఈ నిధులన్నీ పక్కదారిపడుతున్నాయి. సంఘాలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్ల నిధులు కూడా పక్కదారి పడుతున్నాయి. కొందరు సొసైటి పాలకులు దీన్ని ఆసరగా చేసుకొని బోనస్, సబ్సిడీ, భీమా, ప్రమాదభత్యం వంటి వాటిని ఆసరాగా చేసుకొని సొసైటీలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నేత కార్మికులకు అందించే బోనస్‌లను, సబ్సిడీ, భీమా, ప్రమాదభత్యం వంటి పథకాలను కొద్దిమంది కార్మికులకు మాత్రమే అందిస్తూ మిగి లిన మొత్తాలను స్వాహా చేస్తున్నారు. అసలు సొసైటీల్లో నేత పని చేసే కార్మికులకన్నా బినామీ దారులే ఎక్కువుగా ఉన్నారు. నిజమైన నేత కార్మికులు చెప్పే మాటలు ప్రభుత్వంకు వినపడకపోవటం సర్వసాధారణంగా మారింది. ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే ఇతని సభ్యత్వం ప్రశ్నార్ధకంగా మారుతోంది.

అంతేకాకుండా సొసైటిచే నేత కార్మికుల పనితనాన్ని మెరుగు పరచడానికి, నేతలో మరింత నైపుణ్యాన్ని సాధించడానికి ప్రభుత్వం ఆప్కోచే ఎన్‌హెచ్‌డిసి ద్వారా పలు పథకాలను ప్రవేశపెట్టి సొసైటీలకు లక్షల రుపాయల విలువైన పరికరాలను, యంత్రాలను, సరుకును, వీటితో పాటు నిధులను సైతం అందజేసినప్పటికి అవి మూణ్నాళ్ళ ముచ్చటగానే మారుతోంది. ప్రభుత్వం అందించే ప్రయోజనాలను కొందరు దళారులు స్వాహా చేసు_న్నారు. తరతరాలుగా వృత్తిని నమ్ము కొని నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న నేత కార్మికులు ప్రయోజనాలను కాపా డాల్సిన బాధ్యత ఎంత ఉంది.

## మురికి కాలువ మరమ్మతుకు చర్యలు

పీలేరు, జూన్ 25 ప్రభాతవార్తః



స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న మురికి కాలువలను మంగళవారం స్థానిక సర్పంచి షేక్ జీనత్‌షఫీ ఆర్టీసీ బస్టాండు ప్రధాన రహదారిలో బస్సులు లోపలికి వెళ్లే మార్గంలో మురికినీటి కాలువ బ్లాక్ కావడంతో మురికి నీరు రోడ్డుపైకి రావడంతో ప్రజలకు వాహనాలకు ఇబ్బందికరంగా మారడంతో సర్పంచి సమస్యను పరిశీలించి వెంటనే ప్రజల సౌకర్యార్థం వాహనాల సౌకర్యార్థం మురికి కాలువ మరమ్మతులు త్వరలోనే ప్రారంభిస్తామని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## మర్యాదపూర్వక కలయిక

కడప వైద్యవిభాగం, జూన్ 25, ప్రభాతవార్త:



ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడును అమరావతి సచివాలయంలో మంగళవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమీర్‌బాబు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## అధికారులను బెదిరించే హక్కు ప్రవీణ్‌కి ఎక్కడిది

ప్రొద్దుటూరు, జూన్ 25, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని అధికారులను బెదిరించే హక్కు టిడిపి మాజీ ఇంచార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డికి ఎవరిచ్చారని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎందరో కార్యకర్తలు నాయకుల శ్రమ ఫలితమే రాష్ట్రంలో టిడిపి చరిత్రలో లేని విధంగా అఖండ విజయం సాధించిందన్నారు. అలాంటి ఎన్నికలలో తానే తెలుగుదేశం పార్టీని గెలిపించినట్లు ప్రగల్భాలు పలుకుతూ అధికారులను బెదిరించడం సమంజసం కాదన్నారు. ఎన్నికలలో టిడిపి విజయానికి పనిచేశావా లేదా వైసిపి విజయానికి పనిచేశావా స్పష్టం చేయాలన్నారు. టిడిపి అధిష్టానం, ప్రజాభిప్రాయం మేరకే ప్రొద్దుటూరు నియోజకవర్గానికి పెద్దాయనగా పిలవబడే నంద్యాల వరదరాజులు రెడ్డికి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి వారం రోజులు కాకమునుపే ప్రొద్దుటూరులో ఏదో జరిగిపోయినట్లుగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లును రెచ్చగొట్టె ప్రయత్నం చేస్తున్నామంటే తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి సంవత్సర స్థానం దొరుకుతుందన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ టిడిపి నాయకులు కామిశెట్టి బాబు మాట్లాడుతూ టిడిపిలో ఉంటూ కేవలం టిడిపి అభ్యర్థిత్వం ఇవ్వలేదని టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని ఓడించాలనుకోవడాన్ని ఆయన తప్పు పట్టారు. నియోజకవర్గంలో ఎలాంటి కక్ష సాధింపులు చేయకుండా ప్రజా పాలన సాగించాలని సీఎం చంద్రబాబు చెప్పారు అన్నారు. టిడిపి నాయకులు నారాయణ సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికలలో నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన అనంతరం ఇంచార్జి పదవులను రద్దు చేస్తారని తెలిపారు. కానీ ప్రవీణ్‌రెడ్డి తాను టిడిపి ఇన్చార్జినని నియోజకవర్గంలోని అధికారులను బెదిరించడం సమంజసం కాదన్నారు. తక్షణమే టిడిపి అధిష్టాణం ప్రవీణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య మాట్లాడుతూ వైసీపీ కోవర్టుగా పనిచేసిన ప్రవీణ్‌రెడ్డిని వెంటనే తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో బాబు, వద్ది ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నానదిలో కోతకు గురైన దళితుల భూములు

సిద్ధవటం, జూన్ 25, ప్రభాతవార్త:



సిద్ధవటం మండలం కడపాయపల్లె నిరుపేదల ఎస్సీ కుటుంబాల రైతుల భూములు పెన్నా నది పరివాహక ప్రాంతాల వరద భీభత్సంలో కోతకు గురైతే వేసీపీ ప్రభుత్వంలో వీరికి ఎటువంటి న్యాయం జరగలేదని రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న అప్పటి వైసిపి ప్రభుత్వంలో దళితుల రైతులపై వివక్ష చూపారని మంగళవారం కోతకు గురైన భూములను రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆ ప్రాంతంలో పర్యటించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పాలకొండయ్య, ప్రసాద్ నాయుడు, వెంకటరమణ, మేకల రమణ, ఎరికలయ్య, రాజా గజమాలలు వేసి ఘనంగా శాలువాలతో సత్కరించారు. గ్రామస్థులు అడుగడుగునా బాణాసంచా పేలుస్తూ స్వాగతం పలికారు. మా గ్రామ సమస్యల పరిష్కారం కోసం చెప్పిన వెంటనే వచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంధర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పెన్నా నది పరివాహక ప్రాంతాల్లో ఎస్సీ రైతు కుటుంబాల భూములు కోతకు గురైతే ఇక్కడ కూడ వారిపై వివక్ష చూపారని అప్పటి వైసిపి గవర్నమెంట్‌లో రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న మీరు కడప జిల్లా వాసిగా ఉన్న వైయస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి రైతుల భూములు విశయమై వైసీపీ నాయకులు ఎందుకు తీసుకెళ్లలేదని మండిపడ్డారు. మా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెల్లి నిరుపేద ఎస్సీ కుటుంబాల భూములకు కోతకు గురి కాకుండా రిటైర్మెంట్ ఏర్పాటు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. గ్రామంలో స్మశానం కూడ లేదని ఈ ప్రాంత వాసులు నా దృష్టికి తీసుకువచ్చారని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భూములు కోతకు గురైన రైతులకు ఆర్డీఓ, ఎంఆర్ఓ దృష్టికి తీసుకెళ్లి మిట్ట ప్రాంతంలో భూములు ఇచ్చే విధంగా కృషి చేస్తానని ఆ ప్రాంత రైతులకు హామీ ఇచ్చారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

పులివెందుల రూరల్, జూన్ 25, ప్రభాతవార్త ః

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్‌ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్‌లక్ష్మణ్‌రెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా కోశాదికారి రాఘవేంద్రారెడ్డిలు కోరారు. ఈ మేరకు మంగళవారం డిప్యూటి డీఈవో కిష్టప్పను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారన్నారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పలు రకాల పేర్లతో ఫీజులు దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోని పక్షంలో విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు.



## రైతులు పొద్దుతిరుగుడు సాగుపై దృష్టి సారించండి

తంబళ్లపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:



మదనపల్లె డివిజన్‌లోని పడమటి మండలాలలో రైతులు పొద్దుతిరుగుడు పంటలు సాగుపై దృష్టి సారించి అధిక దిగుబడులు పొందాలని మదనపల్లి వ్యవసాయ శాఖ ఏడీ శివశంకర్ పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన ఏవో రమణకుమార్‌తో కలిసి తంబళ్లపల్లె మండలంలోని కోటకొండ, కుక్కరాజుపల్లి, ఎద్దులవారి పల్లె పంచాయతీల్లోని వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. మండలంలో వేరుశనగ విత్తన సాగు, స్థానిక రైతుల సమస్యలపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తంబళ్లపల్లె రైతు భరోసా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లి డివిజన్‌లోని 8 మండలాల్లో 27557 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు, 130 క్వింటాళ్ల కొర్రలు, 700 క్వింటాళ్ల జనుములు, 200 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు సబ్సిడీతో పంపిణీ చేసినట్లు చెప్పారు. 300 క్వింటాళ్ల పొద్దుతిరుగుడు విత్తనాలు ఉచితంగా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ వేరుశనగ సాగు 50 వేల ఎకరాలు కాగా ఇప్పటికే 7వేల ఎకరాలు సాగు చేసినట్లు చెప్పారు. ఆర్‌బీకేలలో రైతులకు డీఏపీ యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ముఖ్యంగా భూసార పరీక్షలలో భాగంగా ఒక్క ఆర్‌బీకే సెంటర్ నుంచి 42 శాంపిల్స్ మండల వ్యాప్తంలో 510 శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపనున్నట్లు చెప్పారు. వారి వెంట ఏఈఓలు సురేష్, అంబేద్కర్, కేశవ, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి బడిలోనే ఉండేలా సమిష్టి కృషి చేద్దాం



తంబళ్లపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని ప్రతి చిన్నారి కచ్చితంగా బడిలో చేర్పించడానికి అధికార యంత్రాంగం కలిసి కట్టుగా సమిష్టి కృషి చేద్దామని ఎంపీడీవో కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన బడికి పోదాం కార్యక్రమంలో భాగంగా అధికారుల సమీక్ష కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సచివాలయాల పరిధిలోని ప్రతి పాఠశాల పరిసర ప్రాంతాల్లోని గ్రామాలలో బడిఈడు వచ్చిన ప్రతి విద్యార్థిని బడిలో చేర్పించడానికి వారి తల్లిదండ్రులను ఒప్పించి బడిలో చేర్పించాలన్నారు. ఈ విషయమై ఎంఈవోలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో కమిటీలు వేసి ఆ కమిటీల ద్వారా ప్రతి గడపను అధికార యంత్రాంగం జల్లెడ పట్టి బడిఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అదే విధంగా నేడు ప్రభుత్వ పాఠశాలలు విద్యా విధానంలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఫలితాలు రాబడుతున్నామని ఈ విషయాన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసి ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో హెడ్మాస్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ హోంగార్డు హృతి

కలికిరి, జూన్ 25, ప్రభాతవార్త:



కలికిపి పీఎస్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న వెంకటరమణ(35) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందిన సంఘటన కలికిరిలో చోటు చేసుకుంది. కలికిరికి చెందిన హోంగార్డు వెంకటరమణ కలికిరి పీఎస్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. హోంగార్డు మృతదేహాన్ని కలికిరి సీఐ మోహన్, పోలీసు సిబ్బంది సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. హోంగార్డు మృతితో వీధిన పడ్డ కుటుంబాన్ని జిల్లా పోలీసు అధికారులు ఆదుకోవాలని హోంగార్డు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేయండి



దువ్వూరు, జూన్ 25, ప్రభాతవార్త:

మండలంలోని మనేరాంపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. వర్శం వస్తే మూడు అడుగుల నీరు నిల్వ ఉంటుంది. ప్రస్తుతం వర్షాలు లేక రోడ్డు గుంతలు పడి ఉంది. ఆ రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధికారులకు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం వర్శపు నీరు లేనందున వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరుతున్నారు. వర్శం వస్తే మళ్లీ నీరు నిలుస్తుందని అప్పుడు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ఆర్‌అండ్‌బి అధికారులు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ రహదారిలో సుమారు 6గ్రామాల ప్రజలు వెళ్లాలని, నిత్యం ద్విచక్ర వాహణాలు, స్కూల్లు, బస్సులు, కార్లు, ట్రాక్టర్లు వెళుతూనే ఉంటాయని, చాలా మంది ద్విచక్ర వాహణాల్లో వెళుతూ కిందపడ్డారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉట్లోత్సవం

రామసముద్రం, జూన్ 25 ప్రభాతవార్త :



రామసముద్రం మినికి గ్రామంలో వెలిసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉట్లోత్సవం కనులు పండుగలా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ బట్టర్ సురేస్ బట్టర్ ఈ ఉట్లోత్సవంలో పూజలు నిర్వహించారు. ఈ పూజలకు కర్నాటక రాష్ట్రం నుంచి కాక తమిళనాడు నుంచి భక్తులు ప్రజలు పాల్గొన్నారు. బక్తులకు అన్నదానం నిర్వహించారు.

### రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఉచిత పశువైద్య శిబిరం

మైదుకూరు జూన్ 25, ప్రభాతవార్త :



రిలయన్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో పశుసంవర్ధక సంచాలకులు ఎన్ ఎ.శ్రీనివాసులు జమ్మలమడుగు డివిజన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గడ్డమాయిపల్లె గ్రామంలో మంగళవారం ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. అందులో భాగంగా 30 పశువులకు సాధారణ వ్యాధుల చికిత్స, 139 గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు. 65 కోళ్ళకు కొక్కెర తెగులు నివారణ మందుల పంపిణీ, 22గేదెలకు చూలు నిర్ధారణ పరీక్షలు మరియు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని మైదుకూరు పశుసంవర్ధకశాక సహాయ సంచాలకులు జి.సుమన్‌కుమార్ తెలియజేశారు. ఈ శిబిరంలో ట్రైనీ పశువైద్య సహాయకులు 8 మందికి డాక్టర్.సి.గుర్విరెడ్డి, ఆర్.సుధాకర్ పశువైద్య సహాయకుల ద్వార శస్ర చికిత్సకు సంభందించిన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిలయన్ పౌండేషన్ మేనేజర్ ప్రకాష్,ప్రోగ్రాం కోఆర్డినేటర్ అమీర్,మౌనిక, సురేష్, జగదీష్, నరసింహులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు. శ్రీరెడ్డి బాబు, కిషోర్ - డాక్టర్స్ వెట్ ఫార్మా, సుబ్బరాయుడు - మాన్ కైండ్ ఫార్మా, పెంచలయ్య -ఇంటాఫ్ ఫార్మా, నరేంద్రా - ఆలెంబిక్ ఫార్మా, మల్లిఖార్జున - జైడేస్ ఫార్మా కంపెనీ వారి నుండి మందులు వితరణ చేయడం జరిగింది.

## 7వ మహాసభను జయప్రదం చేయండి

లక్కిరెడ్డిపల్లె,జూన్ 25,ప్రభాతవార్త:



జులైలో జరగబోవు దళితమిత్ర సంఘం రాష్ట్ర 7వ మహాసభను జయప్రదం చెయాలని దళితమిత్ర సంఘం వ్యవస్థానక అధ్యక్షులు వైపు రామాంజనేయులు తెలిపారు. మంగళవారం అనంతపురం గ్రామంలో జిల్లా విస్తృత స్థాయి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగుల సమస్యల కోసం జులై 21న కడప ప్రస్ క్లబ్ హాల్ నందు రాష్ట్ర మహాసభలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బడుగుబలహీన వర్గాలకు ఆర్థిక సామాజిక, రాజకీయ ఆత్మ గౌరవం, చైతన్యం తీసుకురావాలని ఉద్దేశంతో ఈ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భూమి లేని దళిత,బడుగు బాలహీన వర్గాల వారికి మూడు ఎకరాలు భూపంపిణి చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన భూములకు ఏడాదికి ఒక సారి రెన్యువల్ చేసుకోకుండా శాస్వతంగా పట్టాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఎస్సీ, ఎస్టీ, కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడి సంక్షేమ పథకాలు అర్హులైన పేదవారికి 75 శాతం సబ్సిడితో 20 లక్షల వరకు ష్యూరిటి లేకుండా బ్యాంక్ రుణాలు ఇవ్వాలని కోరారు. అంబెద్కర్ గురుకుల పాఠశాలలో పేదవిద్యాలకు డిగ్రీ, పీజి పెంచి వారి అవకాశాలు కల్పించాలి.విద్యార్థుల బిసి విద్యార్థులు సీట్లు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శంకరన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబులేసు, మహిళా అధనయక్షురాలు బుజ్జమ్మ, మండల అధ్యక్షులు రెడ్డెప్ప, సంఘం నాయకులు కేశవ. మల్లేష్, రామ్మోహన్, భాస్కర్, ఆంజనేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో చీకటిరోజుపై సమావేశం

మదనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :



మదనపల్లెలోని ఓ కళాశాలలో ఎమర్జెన్సీ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పసుపులేటి శంకరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ఆర్థిక సంక్షభం, దేశంపై యుద్దం ప్రకటించినపుడు, అంతర్గనత భద్రత ప్రమాదంలో ఉన్నప్పుడు ప్రకటించాల్సిన ఎమెర్జెన్సీని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఓ నియంతపోకడలో స్వేచ్ఛను హరిస్తూ ప్రజాసమస్యలపై గొంతెత్తే ప్రతిపక్షాలను అణిచివేయడానికి ఎమర్జెన్సీని వాడుకొన్నారు. ఇలా ప్రతిపక్షాలు మాట్లాడకుండా చేసినటువంటికాంగ్రెస్ పార్టీ ఆ తరువాత చిత్తుగా ఓడిపోయిన విషయం తెలిసిందే. నేటి ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో భారతదేశానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని మరింతగా కులమత వర్గ విచక్షణ లేకుండా సమర్థించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆపరేటీవ్ సెల్ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, కళాశాల ఏడి శ్రీలత, ఎల్లంపల్లి ప్రశాంత్, క్రిష్ణయాదవ్, ఓసూరి కిరణ్‌కుమార్, భగవాన్, శంకర్‌రెడ్డి, శోభారాణి, గోరంట్ల రమేష్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

### తల్లికివందనం పథకాన్ని

## ప్రభుత్వస్కూళ్ళకే పరిమితం చేయాలి

మదనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :



ప్రభుత్వ విద్యారంగానికి గొడ్డలిపెట్టుగా మారిన జీఓ నెంబర్ 117ను రద్దు చేయాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను జిల్లా ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి మదుసూదన్ కోరారు. కూటమి ప్రభుత్వంలోనైనా జిఓనెంబర్ 117ను రద్దుపరిచి ప్రభుత్వ విద్యానవ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయాలని దీంతో విద్యార్థుల సంఖ్య బాగా పెరుగుతుందన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ మెగా డిఎస్‌సిలోని నియామకాలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ముందుగా ఎస్టీయూ భవన్‌లో ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను ఆ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంటామోహన్, పోకల మదుసూదన, కడియాల మురళి రాజారెడ్డి, నరసింహులు, ఆర్‌వి.రమణ, శేఖర్‌రెడ్డి, రమేష్‌బాబు, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మీపతి తదతరులు పాల్గొన్నారు.

## ఉచిత పారా మెడికల్ కోర్సులకు ఆహ్వానం

పీలేరు, జూన్ 25 ప్రభాతవార్తః

ఇంటర్మీడియట్ లో ఏగ్రూప్ పాసైన విద్యార్థులకు వందశాతం ఆసుపత్రిలో ఉద్యోగాలు గల 2024-25 విద్యాసంవత్సరంకు సంబందించి బ్యాచ్ అడ్మిషన్లు జరుగుతున్నవి. తెల్ల బియ్యం కార్డు కలిగిన విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజు రీయంబర్సుమెంటు ఇవ్వనుంది. ప్రవీణ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్సు తిరుపతి నందు రెండు సంవత్సరాల కోర్సులు డయాలసిస్ టెక్నీషియన్, ఎక్స్‌రే టెక్నీషియన్ , ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, ఇమేజింగ్ టెక్నీషియన్, అఫ్తాల్మిక్ టెక్నీషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. నర్సింగ్ కోర్సులు(కళాశాల హాస్టల్ నందు ఖచ్చితంగా మెస్ బిల్ బెల్లించాలి) బీఎస్సీ నర్సింగ్ , జీయన్‌ఎం నర్సింగ్, పారామెడికల్ కోర్సులు విద్యార్థులకు దూరప్రాంతాల ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఓబీసీ మైనారిటీ విద్యార్తులకు ప్రభుత్వ ఉచిత వసతి కలదు కలదన్నారు. ఈకోర్సులలో చేరుటకు విద్యార్థులు ఇంటర్ పాసై ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో పాటు అడ్మిషన్ ఫీజు చెల్లించి సీటు కన్ఫామ్ చేసుకోగలరని కోరారు. విద్యార్థులు క్లినికల్ ఎగ్జామ్ ఫీజులు ప్రభుత్వం నిర్ణయించినవి మాత్రమే చెల్లించుకోవలెనన్నారు. 9704456009 గ్రామీణ విద్యార్థులు మెడికల్ విద్యపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు.

## ప్రజా సమస్యలపై పరిష్కారం

పీలేరు, జూన్ 25 ప్రభాతవార్తః

కలికిరి మండలం నగిరిపల్లెలో నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషన్‌కుమార్‌రెడ్డి అందుబాటులో ఉంటారని తెలిపారు. పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషన్‌కుమార్‌రెడ్డి బుధవారం ఉదయం 9 గంటల నుంచి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే పీఏ సత్య తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఉన్న తెదేపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు తమ సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్తే పరిష్కారం చూపేందుకు కషిచేస్తామని అలాగే అధికారులు సైతం సమస్యలపై ఆదేశించడం జరుగుతుందని ఓ ప్రకటనలో తెలిపారు.

**CHANGE OF SUR NAME & NAME**

I, MADHANMOHAN (OLD NAME) D.NO. 13/349 L- 18, NEAR CHAITANYA SCHOOL, VEMPALLI, YSR KADAPA DIST, AP. HERE CHANGE MY SUR NAME & NAME AS RAMIREDDY MADAMOHAN REDDY (NEW NAME) S/o RAMIREDDY NAGI REDDY. HENCEFORTH I MAY BE CALLED AS RAMIREDDY MADA MOHAN REDDY.

**CHANGE OF SUNAME & NAME**

I MADHANMOHAN PUSHPALATHA (OLD NAME) D.NO.13/349 L-18, NEAR CHAITANYA SCHOOL, VEMPALLI, YSR DIST, AP. Here change my Surname & Name as **RAMIREDDY PUSPALATHA** (NEW NAME) W/O RAMIREDDY MADAMOHAN REDDY.HENCEFORTH I MAY BE CALLED AS RAMIREDDY PUSPALATHA .

# ప్రజలకు నిత్యావసర వస్తువులు పక్కాగా పంపిణీ చేయాలి



రాయచోటి, జూన్ 25, ప్రభాతవార్త:

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు నిత్యావసర వస్తువులు పక్కాగా పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లతో జేసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలన్నారు. గోడౌన్‌ల నుంచి రేషన్ షాపులకు సరుకు రవాణా వేగవంతంగా పూర్తి చేసి జులై 1 నుంచి సరుకుల పంపిణీకి సిద్ధంగా ఉండాలన్నారు. రేషన్ షాప్ డీలర్లు ఖాళీగా ఉన్నట్లయితే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకొని సరుకులు పంపిణీ చేపట్టాలన్నారు. ఎండీయు వాహనాల డ్రైవర్లు మరియు ఆపరేటర్ పోస్టులు ఖాళీలు ఉన్నట్లయితే ఇవి కూడా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకొని సరుకుల పంపిణీకి ఆటంకం లేకుండా పంపిణీ శాతాన్ని పెంచాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైనందున అవసరమైన విద్యార్థులకు కుల, ఆదాయ వంటి పత్రాలు జారీ జాప్యం లేకుండా వెంటనే జారీ చేయాలన్నారు. నీటి సరఫరా చేసే పైపులైన్లు పంపింగ్ నుంచి ఇంటి వరకు ఎక్కడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌ఓ రఘురాం, డ్వామా పీడీ మద్దిలేటి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సురేష్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కలికిరి, జూన్ 25, ప్రభాతవార్త:

మండలంలోని పంచాయతీ ప్రజలు డయేరియా వ్యాధి బారిన పడకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో రామకృష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో డయేరియా వ్యాధిపై అదే విధంగా సీజనల్ వ్యాధుల పట్ల పంచాయతీ రాజ్ కమిషనర్ కన్నబాబు ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది సమన్వయంతో గ్రామాల్లో పర్యటించి మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. డ్రైనేజీ కాల్వలు శుభ్రం చేయాలన్నారు. ఎక్కడా గ్రామాల్లో పైపులైన్లు లీకేజీ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యసిబ్బంది డయేరియా వ్యాధి లక్షణాలు వాటి నివారణ గురించి పంచాయతీ ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఎ క్కడైనా డయేరియా వ్యాధికి గురైతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు జరుగుతున్న సమీక్షా సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు హాజరయ్యారు. ఈ సమీక్షా సమావేశానికి మండల స్థాయి వైద్యాధికారులు హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని అప్రమత్తం చేసి ప్రత్యేక చొరవ చూపాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉన్నా వారు హాజరుకాకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. మండలంలో గుట్టపాలెం పంచాయతీ, దిగువ కమ్మవారిపల్లెలో గ్రామస్థులు డయేరియా వ్యాధికి గురై పలువురు అస్వస్తతకు గురయ్యారు. ఇంత జరుగుతున్నా మండల స్థాయి వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్లు పర్యటించి డయేరియాపై అవగాహన కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా మండల స్తాయి వైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించి డయేరియాపై, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి తీసుకోవాల్సిన



జాగ్రత్తలపై పంచాయతీ అదికారులను, ప్రజా ప్రతినిధులను అప్రమత్తం చేసి ప్రజలను సీజనల్ వ్యాధులకు గురికాకుండా చర్యలు తీసుకునేలా జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ పరశురాం, కలికిరి పంచాయతీ ఈవో గురుమోహన్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

### చేనేత వస్త్రసాలను ధరించి

# చేనేత కార్మికులకు చేయూతనివ్వండి



కడప వైద్యవిభాగం, జూన్ 25, ప్రభాతవార్త:

చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు చేయూతనివ్వాలని సుభాషిని అన్నారు. స్థానిక నేక్‌నామ్ కళాక్షేత్రంలో మంగళవారం సాయంత్రం చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకం ప్రదర్శనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని ప్రఖ్యాతిగాంచిన వివిధ జిల్లాల బటన్ మరియు పట్టు వస్త్రాలతో పాటు టైడె చీరలు సికో చీరలు ధర్మవరం గద్వాల, ఉప్పాడ, పోచంపల్లి పట్టు చీరలు మంగళగిరి డ్రెస్ మెటీరియల్ సెట్టింగ్స్ కలంకారి వస్త్రాలు తదితర వస్తువులు అందుబాటులో ఉన్నాయని తెలిఎపారు. చేనేత ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవో అహ్మద్ కృష్ణ, నారాయణమ్మ, వనతి, శేషగిరిరావు పాల్గొన్నారు.

# మల్లయ్య కొండ శివాలయంలో శివనామ సంకీర్తన



తంబళ్లపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండ శివాలయంలో సోమవారం రాత్రి శివ భక్తుల ఆధ్వర్యంలో శివనామ సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె, పెద్దమండెం, ములకల చెరువు, కురబలకోట మండలాలకు చెందిన కళాకారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మల్లికార్జున స్వామి భకక్తులకు, కళాకారులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదే విధంగా మల్లయ్య కొండలోని గౌరీమాత ఆలయం, వినాయకుని గుడి, వీరన్న గెవి, ఎలకతీర్థం, భగీరథి, నిచ్చిన కొండ ప్రాంతాల్లో పూజలు నిర్వహించి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆస్వాదించారు. రాత్రి ఆలయంలో శివనామ సంకీర్తన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.

# కోదండరాముని సన్నిదిల్లోట్రైనీ ఐఎయస్ ఆదికారులు

ఒంటిమిట్ట జూన్25 ప్రబాతవార్త:

స్దానిక కోదండరామాలయాన్ని మంగళవారం రాష్టనికి చెందిన ట్రైనీ ఐఏయస్ ఆదికారులు సందర్శించారు. ఈ సందర్బంగా ఆలయ ఆర్చకులు వీణరాఘవాచార్యులు వారికి స్వాగతం పలికిఆలయ మార్యదలు చేశారు.వీరు స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏపి దర్శన్ లోబాగంగా తిరుపతి వెళుతు ఒంటిమిట్టకు విచ్చేశారు.కర్నూలు జిల్లాకు చెందినకల్యాణి,చిత్తూరుకు చెందినవంశీ, గుంటుకు చెందిన జగన్నాద్,ఆనంతపురం కు చెందినవిన్మత్న,కాకినాడ కు చెందినభవనా,ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిననాక్‌ఓల్‌లు సందర్శించారు. వీరికి ఆల య చరిత్రగురించి ఆర్చకులు వీణరాఘవాచార్యులు తెలియజేశారు. ఆనంతరం వీరు తిరుపతికి వెళ్లారు. ఈ కార్య క్రమంలో మండ ల ఆదికారులు, యస్‌బి కాని స్టేబుల్ సుబ్బారెడ్డి తదతరులు పాల్గోన్నారు.



# ఎస్‌ఆర్‌ఐటి డిప్లమో విధ్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 25, ప్రభాతవార్త:

ఏపీ ఎస్.బి.టి.ఈ.టీ వారు మార్చి, ఏప్రిల్‌లో డిప్లమో సెకండియర్ 4వ సెమిష్టర్‌కు నిర్వహించిన పరీక్షా ఫలితాలలో సివిల్ విభాగం నందు బి.ప్రయోగ 96శాతం, ఎస్.బాబా మహమ్మద్ బాష 82.60 శాతం, ఈఈఈ నందు పి.కిరణ్‌కుమార్ 93.10శాతం, యూ.వెంకట కళ్యాన్ 93.10శాతం, ఎం.రాజకుమార్ రెడ్డి 87.80శాతం, పి.భార్గవి 84.20శాతం మరియు ఈసీఈలో ఎం.పవిత్ర 96.80శాతం, ఏ.నాగ సుచరిత 96.శాతం, వై.స్వర్ణలత 95.30శాతం మార్కులు సాధించి కళాశాల మొదటి, రెండు, మూడవ స్థానాలు దక్కించుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సంధర్భంగా పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విధ్యార్థులను చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వెంకటేశ్వర రెడ్డి మరియు హెచ్‌ఓడిలు అభినందించారు.



# బేకరి యజమానికి రూ.10వేలు జరిమానా



బద్వేలు, జూన్ 25 (ప్రభాతవార్త):

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో ని రాజు బేకరి యజమానికి మున్సి పల్ కమిషనర్ రూ.10వేలు జరిమానా విధించారు. సోమవారం నా డు ఓ వ్యక్తి తన కుమారుడి పుట్టిన రోజును పురస్కరించుకునిరాజు బేక రీలో కేక్ తీసుకున్నారు. ఇంటికి వె ళ్లి తిని చూడగా చేదుగా ఉండడం తో అనుమానంతో లోపలివైపు చూ డగా కేకు బూజు పట్టింది. ఈ విష యాన్ని మున్సిపల్ దృష్టికి తీసుకె ళ్లగా ఆయన ఆదేశాల శానిటేషన్ సి బ్బంది బేకరరిని పరిశీలించారు. అలాగే పట్టణంలో డయేరియా కేసులు అధికంగా ఉన్నాయని, బయట దొరికే ఆహారం పట్ల జాగ్రత్త వహించాలని కమిషనర్ ప్రజలకు సూచించారు.

# డిసి.గోవిందరెడ్డి యువసేన ఆధ్వర్యంలో రక్తదానం

పోరుమామిళ్ల, జూన్ 25(ప్రభాతవార్త):

డీసి.గోవిందరెడ్డి యువసేన ఆధ్వర్యంలో మంగళవారం నాగిపోగు అజయ్‌కుమార్ రక్తదానం చేశారు. పోరుమామిళ్లలోని ప్రసాద్ హాస్పిటల్‌లో ఉప్పలూరు గ్రామానికి చెందిన లక్ష్మిప్రసన్నకు రక్తం అవసరం కావడంతో ఇదితెలుసుకున్న అజయ్‌కుమార్ రక్తదానం చేశారు.ఈ సందర్భంగా లక్ష్మిప్రసన్న కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## లోకేష్‌కు శుభాకాంక్షలు

కడప వైద్యవిభాగం, జూన్ 25, ప్రభాతవార్త:

విజయవాడలోని సచివాలయంలో హెచ్‌ఆర్‌డీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్‌ను కడప తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# సచివాలయ ఉద్యోగులపై భారం తగదు

పోరుమామిళ్ల , జూన్ 25, ప్రభాతవార్త

పెన్షన్ల పంపిణీ సచివాలయ ఉద్యోగుల ద్వారా చేయాలన్న మంత్రివర్గ నిర్ణయం కారణంగా సచివాలయ ఉద్యోగులపై పనిభారం పెరగనుందని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఎలాగైనా ప్రజల నుంచి దూరం చేయాలని చంద్రబాబు ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వాలంటీర్లు చేసే పనిని లక్షా 40 వేల మంది సచివాలయ ఉద్యోగులతో చేయించాలనుకోవడం అవివేకమన్నారు. అలాగే వాలంటీర్లకు నెలకు రూ.10వేలు వేతనం ఇస్తామని ప్రకటించిన చంద్రబాబు ఆ వాలంటీర్ వ్యవస్తను ఎత్తివేయడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేగాక గతంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి కేవలం తెలుగుదేశం కార్యకర్తలకే ఆ కమిటీల్లో అవకావం ఇచ్చారని గుర్తు చేశారు. కానీ వాలంటీర్ వ్యవస్థలో అన్నిపార్టీల వారు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



### అధిక పీజులు వసులు చేస్తున్న

# ప్రైవేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలి



మైదుకూరు జూన్ 25, ప్రభాతవార్త :

అధిక పీజులు వసులు చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి జగదీస్ మరియు నాగరాజులు ఎంఈఓ పద్మలతకు వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మైదుకూరు మండలంలోని అనుమతులు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకొని వాటి గుర్తింపును రద్దుచేయాలని పేర్కొన్నారు.అదే విధంగా మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో ధనార్చనే ధ్యేయంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ నడుపుతున్నటువంటి విద్యాసంస్థలపై ర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలో గుర్తింపులేని పాఠశాలలపై చర్యలు తీసు కోవాలని హెచ్చరించారు. అడ్మిషన్ల సమయంలో వేలకు వేల రూపాయల అడ్మిషన్ ఫీజుకింద రాబడుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కొన్ని పాఠశాలలు టెక్నోస్కూల్, ఈ టెక్నోస్కూల్, మెడికల్,ఐఐటి, జేఈఈమెయిన్స్ పేర్లతో అక్షల్లో ఫీజులు వసూలు చేస్తూన్నాయి. వీటిపై క్షణం స్పదించి వాటి గుర్తింపు రద్దుచేయాలని వారు డిమిండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తూన్నటువంటి పాఠశాలలపై చర్యతీసుకొవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని ఈ సంధర్భంగా హెచ్చరించారు.

### వైయస్సార్ జిల్లాకు కడప పేరును

# పునరుద్ధరించాలని ఎమ్మెల్యేకి వినతి

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 25, ప్రభాతవార్త:

జిల్లా పేరులో 'కడప' అనే పదాన్ని పునరుద్ధరించి జిల్లా పేరును "వైఎస్ఆర్ కడప" జిల్లాగా ఆంధ్రప్రదేష్ రాష్ట్ర ప్రభుత్వం మార్పు చేయాలని ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఆంధ్రప్రదేష్ రాష్ట్ర విభజన హామీల ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు. కడప అనేది తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి తొలి ప్రవేశ ద్వారా కాబట్టి వేల సంవత్సరాల ఘనమైన చరిత్రని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం, ప్రజల అందరి మీద ఉంది అని వివరించడం జరిగింది. జిల్లా ప్రజల యొక్క ఆకాంక్షని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి, జిల్లా పేరును "వైఎస్ఆర్ కడప" జిల్లాగా మార్పు చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు డాక్టర్ పాతకోట శ్రీనాథరెడ్డి, డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి, డాక్టర్ బ్రహ్మేశ్వర్ కుమార్, డాక్టర్ శంకర్ రెడ్డి, ప్రముఖ కవి జింకా సుబ్రమణ్యం పాల్గొన్నారు.

